# ఆలేరులో 90.77 శాతం పోలింగ్



- రాత్రి 9 గంటల వరకు సాగిన పోలింగ్
- అత్యధికంగా బొమ్మలరామారం మండలంలో నమోదు
- అత్యల్పంగా ఆలేరు మండలం..

యాదగిరిగుట్ట, డిసెంబర్ 1 : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గురువారం ఉదయం 7 గంటలను ప్రారంభమైన పోలింగ్‌కు రాత్రి 9 గంటల వరకు కొనసాగింది. గతంతో పోలిస్తే ఈసారి ఓట్ల నమోదు గణనీయంగా పెరిగింది. ఆలేరు నియోజకవర్గంలో 309 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. 2,33,266 ఓట్లు ఉండగా 2,11,744 ఓట్లు పోలై 90.77 శాతం ఓట్లు నమోదయ్యాయి. ఇందులో అత్యధికంగా బొమ్మలరామారం మండలంలో నమోదయ్యాయి. మొత్తం 28,692 ఓట్లకు గానూ 26,868 ఓట్లు పోలై 93.64 శాతంగా నమోదైంది. అత్యల్పంగా ఆలేరు మండలంలో ఓట్లు పోల్ అయ్యాయి. 34,246 ఓట్లకు గానూ 29,591 ఓట్లు పోల్ అవగా, అత్యల్పంగా 86.41 శాతం నమోదైంది. ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం వరకు పుంజుకున్నది. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరుగడంతో అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.




తిరుమలగిరిలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

తిరుమలగిరి, డిసెంబర్ 1 : ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, సురక్షితం కాని లైంగిక చర్యలు, రక్త మార్పిడి వల్ల సోకుతుందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. మండల కేంద్రంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఎయిడ్స్ డే అవగాహన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. హెచ్ఐవీ బారిన పడిన వారు ఏఆర్‌టీ సెంటర్‌లో మందులు వాడితే తమ జీవిత కాలం పెంచుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ వందన, సీహెచ్ఓ బిచ్యానాయక్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

KIDNY STONES
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-AII

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా. రర్లపల్లి, మం. నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | ఆలేర్/జనగామ : 9182777638

## ఆలేరులో బీఆర్ఎస్‌దే గెలుపు

- ఆ పార్టీ మండలాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి

బొమ్మలరామారం, డిసెంబర్ 1 : ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్‌గౌడ్, ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చీకటిమామిడి గ్రామంలో విలేకరులతో వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ ఫలితాలు ప్రతి ఒక్కరికీ అందాయని పేర్కొన్నారు. మరింత అభివృద్ధి కోసం ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టకట్టడం ఖాయమన్నారు. ఎగ్జిట్‌పోల్ సర్వేలు చూసి కార్యకర్తలు అయోమయానికి గురికావద్దని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బాలనర్సింహ, కుషంగల సత్యనారాయణ, రామిడి రాంరెడ్డి, భట్కీర్ బీరప్ప, గౌడుగు చంద్రమౌళి, వడ్లకొండ ఆనందచారి, కొండోజు ఆంజనేయులు, కుక్కదువ్వు ఉపేందర్ పాల్గొన్నారు.

## డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిపై దాడి సరి కాదు

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదయ్య



మోటకొండూర్, డిసెంబర్ 1: ఆలేరు మండలంలోని కొలనుపాకలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి వాహనంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం సరి కాదని బీఆర్ఎస్ మోటకొండూర్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య అన్నారు. శుక్రవారం మండల విలేకరులతో ఆయన మాట్లాడారు. బీర్ల ఐలయ్య ఓడిపోతాడనే భయంతో కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక దాడికి పాల్పడ్డారని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

## పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

తిరుమలగిరి, డిసెంబర్ 1 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-07 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పేరం కుమార్, శీల మల్లేశ్ శుక్రవారం పాఠశాలకు ప్రింటర్‌ను బహూకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

## మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

- ఆ పార్టీ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం) : సీఎం కేసీఆర్ సారథ్యంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. కొన్ని సర్వే బృందాలు తప్పుడు ఎగ్జిట్‌పోల్స్‌ను ప్రచారం చేస్తున్నాయని, అలాంటి ఎగ్జిట్‌పోల్స్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తలు నమ్మొద్దన్నారు. ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందనున్నట్లు తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, మాజీ మండలాధ్యక్షుడు బాషబోయిన ఉప్పలయ్య, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా డైరెక్టర్ కోరె భిక్షపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, కొరటికల్ సర్పంచ్ కోల సత్తయ్యగౌడ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నాతి మల్లికార్జున్, మండలాధ్యక్షుడు నాగరాజు, సత్తయ్య, విశాల్, సతీశ్, వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

### గొంగిడి సునీతమ్మ గెలుపుఖాయం

యాదగిరిగుట్ట : ఆలేరు నియోజకవర్గ ఓటర్లు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి అండగా నిలిచారని, ఆమె భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్ ఆకాంక్షించారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో మీడియాతో మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్ సర్వేలు అంచనాలు తప్పేలా ఫలితాలు ఉండబోతున్నాయని పేర్కొన్నారు. పదేండ్లుగా నియోజకవర్గంలో గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి దంపతులు చేసిన అభివృద్ధితోపాటు సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు చూసి నియోజవర్గంలో 80 శాతం ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని అన్నారు. ఎవరెన్ని ఆరోపణలు చేసినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్

## కాంగ్రెస్ నాయకులు రౌడీ రాజకీయాలు మానుకోవాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్

ఆలేరు రూరల్, డిసెంబర్ 1 : కాంగ్రెస్ నాయకులు రౌడీ రాజకీయాలు మానుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆలేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడ్డారని విమర్శించారు. ఎమ్మెల్యే అభ్యర్థి తరఫున ఎన్నికల ఏజెంట్‌గా నియోజకవర్గమంతా తిరిగే అనుమతిని ఎలక్షన్ కమిషన్ ఇస్తుందన్న కనీస అవగాహన కూడా లేకుండా కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యాలకు దిగడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. గొంగిడి మహేందర్‌రెడ్డి కారుపై రాళ్లతో దాడి చేసిన సంఘటనను ప్రజలు తీవ్రంగా ఖండించాలని తెలిపారు. కాంగ్రెస్ రౌడీ రాజకీయాలను సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మండల సెక్రటరీ జనరల్ రచ్చ రాంనర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, సర్పంచ్ కోటగిరి పాండరి, విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు మామిడాల భానుచందర్, ఆరె రాములు, జనగాం వెంకటపాపిరెడ్డి, నీల రామన్న పాల్గొన్నారు.

### ఓటమి భయంతోనే దాడి..

గుండాల : ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కారుపై రాళ్లతో దాడి చేశారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎండీ ఖలీల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మండడి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గ రాజకీయాల్లో గొంగిడి దంపతులు నిజాయితీ కలిగిన వారని, అటువంటి వారిపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఆలేరులో గులాబీ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.